ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి : ఎంపీ నామా

ఖమ్మం, మార్చి 11 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటుడు దివంగత నందమూరి తారక రామారావుకు భారతరత్న అవార్డు ఇవ్వాలని బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు ప్రధానికి ప్రత్యేక లేఖ రాశారు. భారతీయ సినిమా రంగంతోపాటు, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా విశిష్ట సేవలందించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.

అడిషనల్ డీసీపీగా నరేష్‌కుమార్

సీపీతో డీసీపీ నరేష్‌కుమార్

ఖమ్మం, మార్చి 11 : ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా ఏ. నరేష్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునిల్‌దత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా జయశంకర్ భూపాల్ జిల్లా నుంచి ఖమ్మానికి బదిలీ అయ్యారు.

స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా వెంకటేష్

స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా ఎన్.వెంకటేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునిల్‌దత్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

తీర్థాల జాతర ఆదాయం రూ.38.68 కోట్లు

కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

ఖమ్మం రూరల్, మార్చి 11: తీర్థాల జాతరకు ఆదాయం మొత్తం రూ38.68కోట్లు వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్ శేషయ్య సోమవారం తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 7నుంచి 11వరకు మండల పరిధలోని తీర్థాల జాతరకు హుండీ ఆదాయం, వివిధ రూపాల ద్వారా ఈ ఆదాయం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే 3,25 764 ఆదాయం అదనంగా సమకూరిందన్నారు. దేవాదయశాఖ పరిశీలకులు ఆర్ సమత, మాజీ సర్పంచ్ బోడ వెంకన్న, గ్రామస్థుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు.

ముగిసిన కోటిలింగాల జాతర

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న కమిటీ సభ్యులు

కారేపల్లి, మార్చి 11: మహాశివరాత్రిని పురస్కరించుకొని మూడు రోజుల పాటు కొనసాగిన కోటిలింగాల జాతర సోమవారంతో ముగిసింది. జాతరకు సంబంధించిన హుండీలను లెక్కించగా రూ.3.5లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ చీమల కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు వర్ష మోహన్, ఈసం వెంకటేశ్వర్లు, కృష్ణ, బాబు, రాంబాబు, వీరస్వామి, సంపత్, సాయి, రాము, వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకొయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నేలకొండపల్లి బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గార్లపాటి నరసింహారావు** S/o: వెంకటేశ్వర్లు, **వయస్సు** : 40సం॥లు, **నివాసం** : ఇ.నెం.1-2-1/4, అరకాయలపాడు గ్రామం, ఏన్కూర్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్లీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ ,ఖమ్మం రూరల్ మండలం,వెదతండ గ్రామ పంచాయతీ ఏరియాలో ఏ వార్డునకు ,ఏ బ్లాకుకు చెందనటువంటి ఏదులాపురం రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్.167 మిం.లే.,భూళి స్థల విస్తీర్ణం 511-59 చ.గజములు లేక తత్సమానం 427-74 చ.మీటర్లు **డాక్యుమెంట్ నెం. 3527/2021** గల స్థిరాస్తి నకు హద్దులు : **తూర్పు:** రాయవరపు అంకమ్మ గారి ఖాళీ స్థలం, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : రాయల మేరీ విజయం గారి ఖాళీ స్థలం, **దక్షిణము** : రావూరి రామచంద్రయ్య గారి ఖాళీ స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నిక

ఖమ్మం సిటీ, మార్చి 11 : ఖమ్మం జిల్లా సీనియర్ కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం రాత్రి నగరంలోని జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్‌లో ప్రకటించారు. నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్‌గా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడిగా తుంబూరి దయాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కటికల క్రిస్టోఫర్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు వైస్ ప్రెసిడెంట్‌గా హరిప్రసాద్, మల్లేష్, మేకల మల్లిబాబు, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా మంద నాగప్రసాద్, సుధాకర్‌రావు, పిచ్చయ్య, సుధాకర్, లక్ష్మీనారాయణ, ట్రెజరర్‌గా ప్రసాదరావును నియమించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకొయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మణుగూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ములకలపల్లి తులసి కుమారి** W/o: **ఇదుపులపాటి అశోక్, వయస్సు** : 35సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం**:ఇ.నెం. 2-1-225, అశోక్‌నగర్, మణుగూరు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్లీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం అశ్వారెస్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ రఘునాథపాలెం మండలం, మంచుకొండ గ్రామపంచాయితీ, మంచుకొండ రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్లు : 365/ఆ, 364/ఆ, 363/ఆ, 364/ఇ/3/2, 366/ఎల/2, 366/రు మరియు 366/ఇ/2 మిం.లే. **డాక్యుమెంట్ నెం. 2955/2023,** ప్లాటు నెంబరు : 75, విస్తీర్ణము :150.00 చ॥గ॥= 125.41 చ॥మీ॥ గల స్థిరాస్తినకు హద్దులు : : **తూర్పు:** ప్లాటు నెంబరు 70, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెంబరు 76, **దక్షిణము** : ప్లాటు నెం.74.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాకొయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోతు రాము** S/o: **రామెజీ, వయస్సు** : 36సం॥లు, **నివాసం** : ఇ.నెం.5-39, కుళ్ళంతండ, మేడిదపల్లి, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్లీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ కూసుమంచి సబ్‌రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, రఘునాథపాలెం మండలం, వేపకుంట్ల గ్రామపంచాయితీ పరిధిలో వేపకుంట్ల రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్లు : 273, 264/ఇ/4, 264/ఆ/6, 264/ఆ/7, 264/ఆ/5, మిం.లే. "LOHITHA BRUNDAVANAM-A"నందు, **డాక్యుమెంట్ నెం. 501/2022** గల ప్లాటు నెంబరు : 59, విస్తీర్ణము : చ॥గ॥111-11= 92-89 చ॥మీ॥ గల స్థిరాస్తి నివేశన ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు:** 30 అడుగు వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **పడమర** : ప్లాటు నెంబరు :78, **ఉత్తరం** : ప్లాటు నెం. 60, **దక్షిణము** : ప్లాటు నెంబరు :58.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

ఖమ్మం కలెక్టర్ గౌతమ్

ఖమ్మం, మార్చి 11 : జిల్లాలో ధరణికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్డీవో గణేశ్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, మదన్‌గోపాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

క్రీడల్లో గెలుపోటములు సహజం

బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

చింతకాని, మార్చి 11 : క్రీడల్లో గెలుపోటములు సహజమని కొత్తగూడెం ఎమెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని నేరడ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. అనంతరం బహుమతులు సాధించిన జట్లకు షీల్డ్‌లతో పాటు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు దూసరి నేతాజీ, నాయకులు పోటు ప్రసాద్, భాగం హేమంతరావు, పావులూరి మల్లిఖార్జున్, జితేందర్‌రెడ్డి, రవీంద్రబాబు, దూసరి గోపాలరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యోత్సవ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం రూరల్, మార్చి 11: ఈ నెల 21,22 తేదీల్లో జాతీయ స్థాయి టెక్నికల్, కల్చరల్ ఫెస్టు ఏర్పాటు చేసినట్లు శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ సాయిగీతిక తెలిపారు. సోమవారం మండలంలోని పొన్నెకల్ శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఫెస్ట్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ప్రిన్సిపాల్, ఇతర అధికారులతో కలిసి డైరెక్టర్ డాక్టర్ సాయిగీతిక ఆవిష్కరించారు. అనంతరం కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడారు. ఈ జాతీయ మహోత్సవ్-2024కు ఐదు రాష్ట్రాల నుంచి 4వేల మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కళాశాల చైర్మన్ పన్నాల కృష్ణమూర్తి, సీఈఓ, ఏవో పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రశేఖర్

ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

కల్లూరు, మార్చి 11: మండలంలో ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కల్లూరులో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. డ్రైనేజీ వాటర్ సాగర్ కాలువలో కలిసేలా చేశారని, దీనిని మళ్లించి కాలువలో కలవకుండా ఏర్పాట్లు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడనున్నట్లు తెలిపారు. గృహజ్యోతిలో జీరో కరెంటు బిల్‌ను పొందేందుకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామసభలో ఈవో కృష్ణారావు, ఎంపీటీసీలు లక్ష్మణ్‌రావు, కొండూరు కిరణ్‌కుమార్, ఎస్‌కే కమ్లీ, అధికారులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కుష్ఠు నివారణపై అవగాహన ర్యాలీ

ముదిగొండ, మార్చి 11: జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో వైద్య సిబ్బంది సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణాదేవి మాట్లాడుతూ.. ఈ నెల 11 నుంచి 24 వరకు కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో దుర్గామల్లేశ్వరి, సూపర్‌వైజర్ సరోజిని, లత, ఏఎన్ఎమ్ కృష్ణమణి, రాణి, మహారున్నీష, పద్మావతి పాల్గొన్నారు.

ఆలయంలో సాంస్కృతిక ప్రదర్శనలు

మధిర, మార్చి 11: మహాశివరాత్రి పురస్కరించుకొని మృత్యుంజయస్వామి ఆలయంలో మాటూరుపేట శ్రీసీతారామాంజనేయస్వామి కళాపరిషత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. రామాంజనేయ యుద్ధం, శ్రీకృష్ణ రాయబారం నాటకం ప్రదర్శించారు. ఈ కళాప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్సై సంధ్య, ఆలయ నిర్వాహణ అధికారి జగన్మోహన్‌రావు, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, మల్లు సూర్యవిక్రమార్క, సూరంశెట్టి కిశోర్ పాల్గొన్నారు.

భక్తరామదాసు లిఫ్ట్ ద్వారా చెరువులు నింపాలి

తిరుమలాయపాలెం, మార్చి 11: భక్తరామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని చెరువులు నింపాలని సోమవారం రైతులు తహసీల్దార్ కార్యాలయంలో డీటీ నర్సింహారావుకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో తాగు,సాగు నీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఎం.రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి రమేష్, వీరస్వామి, నాగయ్య, శ్రీనివాసరెడ్డి, మల్సూరు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో 'ఆశ డే'

ఎర్రుపాలెం, మార్చి 11: మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సాకేత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు వెంకట్‌లాల్, సీహెచ్‌వో కాంతమ్మ, హెచ్ ఈవో సదాశివరావు, పీహెచ్ఎన్ రాణి, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటప్పయ్యకు పలువురి నివాళి

కొణిజర్ల, మార్చి11: మండలంలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వెలనాటి వెంకటప్పయ్య ఇటీవల మృతిచెందారు. సోమవారం జరిగిన దశదినకర్మకు పలు పార్టీల నాయకులు హాజరై వెంకటప్పయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో మాజీఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్, కొండబాల కోటేశ్వరరావు, సామినేని నరసయ్య, నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వరరావు, నల్లమల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఎక్కువ డబ్బులు తీసుకుంటే చర్యలు

కల్లూరు, మార్చి 11: ఆధార్ మార్పు కోసం ఏదైనా ఒకటి ఆధారంగా ఉంటే సరిపోతుందని, మీసేవాల్లో అదనంగా డబ్బులు వసూళ్లు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సాంబశివుడు మీసేవా నిర్వాహకులను హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మీసేవాల్లో

సంక్షిప్తం

ప్రజలు తమ సర్టిఫికెట్లు, ఇతర పనుల నిమిత్తం వస్తే నిర్దేశించిన ప్రకారం ధరను మాత్రమే వసూలు చేయాలని, అలాకాకుండా అదనపు వసూళ్లకు పాల్పడిన చర్యలు తప్పవన్నారు. అధిక ధరలు వసూలు చేస్తే 97013 46956కు ఫోన్ చేయాలన్నారు.

రామలింగేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

వైరారూరల్, మార్చి 11: మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజులుగా జరిగిన జాతర హుండీని సోమవారం లెక్కించగా రూ.8.20లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.

ఎందరో అభాగ్యులకు అండగా లయన్స్‌క్లబ్

వైరాటౌన్, మార్చి 11: ఎందరో అభాగ్యులు అండగా నిలుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వైరా లయన్స్‌క్లబ్ ప్రజాదరణ పొందుతుందని ఎస్ఆర్ఐ ఫౌండేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ బాబు బయన్న అన్నారు. స్థానిక నిమిషాంబిక కల్యాణ మండపంలో ఆదివారం రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన లగడపాటి రీజన్ మీట్‌లో ఆయన మాట్లాడారు. అనంతరం నిరుపేద మహిళలకు 5 కుట్టుమిషన్‌లు, రెండు తోపుడు బండ్లను అందజేశారు. రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా 320 గవర్నర్ శివప్రసాద్, అంబాసిడర్ కాపా మురళీకృష్ణ పాల్గొన్నారు.

డీసీసీబీలో మహిళా దినోత్సవం

ఖమ్మం వ్యవసాయం, మార్చి 11 : నగరంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యాలయంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు మహిళా అధికారులు నర్మద, పద్మావతితో కలిసి మహిళా ఉద్యోగులకు పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. 60శాతానికి పైగా బ్యాంకుల్లో మహిళా ఉద్యోగులు, అధికారులు ఉండడం సంతోషదాయకమన్నారు.

బ్యాంకు ఉద్యోగుల ఉమెన్స్ డే

ఖమ్మం వ్యవసాయం, మార్చి 11 : జిల్లా బ్యాంకు ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. నగరంలోని యూనియన్ బ్యాంక్ ఇండియా మెయిన్‌బ్రాంచిలో జరిగిన వేడుకలకు ఆయా బ్యాంకులకు చెందిన అధికారులు, ఉద్యోగులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీబీ జనరల్ మేనేజ్ ఆకుల పద్మావతి అధికారులు, ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు పాశం నాగేందర్, సెక్రటరీ తలారీ రాజేష్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, రామకృష్ణ, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై దృష్టిసారించాలి

వేంసూరు, మార్చి 11: వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో నాగేశ్వరరావు అన్నారు. సోమవారం వేంసూరు రైతువేదికలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో రంజితకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జయలక్ష్మి, ఏవో రామ్మోహన్‌రావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలేరు సంతలో సిండి'కేట్లు'

ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

మళ్లీ 14కు వాయిదా

కూసుమంచి, మార్చి 11: పాలేరు సంత వేలం మరోసారి గుత్తేదారుల సిండికేట్‌తో వాయిదా పడింది. గత సంవత్సరం వేలంలో రూ.64 లక్షలు పంచాయితీకి ఆదాయం వచ్చింది. ఈ సారి గుత్తేదారులు సిండికేట్ కావడంతో మద్దుతు ధర కంటే తక్కువగా పాట పాడడంతో వాయిదా పడుతున్నాది. రెండు దఫాలు వేలం నిర్వహించినా రూ. 34 లక్షల కంటే ఎక్కువగా ముందుకు పోకుండా అడ్డుకుంటున్నారు. సోమవారం జరిగిన వేలంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో రామచందర్ రావు, ఎంపీటీసీ శీలం నాగమణి, పంచాయతీ కార్యదర్శి నరేశ్ పాల్గొన్నారు.

ముస్లింలకు సంద్ర శుభాకాంక్షలు

సత్తుపల్లి టౌన్, మార్చి 11: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ముస్లింలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. రంజాన్‌మాసంలో నిర్వహించే ఉపవాసదీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

నాలుగు టిప్పర్ల పట్టివేత

పెనుబల్లి, మార్చి10: మండలంలోని యడ్లబంజర, కందిమళ్లవారిబంజర గ్రామశివారు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా టిప్పర్లతో మట్టి తరలిస్తుండడంతో పోలీసులు దాడి చేసి నాలుగు టిప్పర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మట్టి తరలిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టారు. మట్టి మాఫియాపై ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

సత్తుపల్లి టౌన్, మార్చి 11: సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లిష్ (01) పోస్టుకు ఈ నెల 14వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్ట్‌లో 55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 50శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 13వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 94404 76739, 9490 065497లో సంప్రదించాలని కోరారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

వేంసూరు, మార్చి 10: మండలంలోని భీమవరం గ్రామంలో కోడిపందేల స్థావరాలపై పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో ముగ్గురు వ్యక్తులను, రూ.7,900 నగదు, రెండు కోడిపుంజులు, రెండు కోడికత్తులను స్వాధీనం చేసుకున్నట్లు వీఎం బంజర ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. అదేవిధంగా రాజమండ్రి నుంచి అక్రమంగా ఇసుక లోడ్ చేసుకొని ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్న లారీని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

కోటమైసమ్మకు బంగారు తాడు బహూకరణ

బంగారు త